# <u>పత్రికా ప్రకటన</u>

తేది.01.08.2017.

## టాస్క్‌ఫోర్స్ ఆధ్వర్యంలో వివిద పోలీస్ స్టేషన్ల పరిధిలో తనికీలు

### జూదం, మద్యం, గంజాయి సేవించే వారిని పట్టివేత

విజయవాడ సిటీ పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై టాస్క్‌ఫోర్స్ అదికారులు ఏసిపి పి.మురళీధర్, ఇన్స్‌పెక్టర్ ఆర్.సురేష్ రెడ్డి మరియు వారి సిబ్బందితో కలిసి విజయవాడ పటమట, మాచవరం, ఎస్.ఎన్.పురం, ఎ.యస్.నగర్ మరియు నున్న పోలీస్ స్టేషన్ పరిధిలో అసాంఘిక వ్యక్తులు అల్లరిమూకల గురించి గాలింపు నిర్వహించడం జరిగింది.

ఈ నేపద్యంలో ఈ రోజు అనగ ది.01.08.2017వ తేది మధ్యాహ్నం సుమారు 1 గంట సమయంలో న్నున పోలీస్ స్టేషన్ పరిధి సుందరయ్య నగర్ కట్టవద్ద రోడ్డమీద జూదం ఆడుతూ చుట్టు ప్రక్కల ప్రజలకు ఇబ్బంది కలిగించి 1) సేసెట్టి ఉషాకుమార్ 2) చెట్టుబుద్దుల సాయి, 3) వెలగాడ శ్రీనివాసరావు, 4) పులకరం నాగేశ్వర రావు, 5) పొలిపల్లి గంగా మదన కుమార్, 6) పిసిని నాగరాజు, 7) చిత నరేష్, 8) గోగుల వెంగల రావు, 9) వెలదండ్ల సాయికుమార్, 10) నారపోగు రాజేష్‌లను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి జూదం ఆడుచున్న పేక ముక్కలు నగరు రూ.1000 మరియు సెల్ ఫోన్లు-5 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అదే క్రమంలో ఈ రోజు మధ్యాహ్నం సుమారు 2 గంటలకు నున్న పోలీసు స్టేషన్ పరిధి వాంబే కాలనీ డిస్నీ ల్యాండ్ వద్ద పబ్లిక్ స్థలములో మధ్యం సేవిస్తూ చుట్టు ప్రక్కల వారికి ఇబ్బంది కలిగిస్తున్న 1) మోడ్ల దిలీప్, 2) సిగిరెడ్డి రాము, 3) కొంతుం దుర్గ రాజు, 4) సిగిరెడ్డి శివ కృష్ణ, 5) ఈర్ల అనిల్‌కుమార్, 6) గుర్రం ఉదయ్ భాస్కర్, 7) దార్ల మణికంఠ, 8) ఈర్ల ప్రసన్నకుమార్ అనువార్లను అదుపులోకి తీసుకుని వారి వద్దనుండి కింగ్ ఫిషర్ భీర్ బాటిల్స్-2, అరిస్ట్రాక్రాట్, యమ్.సి విస్కీ బాటిల్స్-2, సెల్ ఫోన్లు-4 మరియు ఆటో-1 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

అదే క్రమంలో ఈ రోజు సాయంత్రం సుమారు 4 గంటలకు పటమట పోలీస్ స్టేషన్ పరిధిలోని రామవరప్పాడు రైల్వేస్టేషన్ దగ్గర గంజాయి తాగుతున్న 1) దొడ్డవపు సుబ్రహమణ్యం, 2) జగన్నాధం కేశవులు, 3) చల్లా ముత్తియ్య, 4) మల్లిమూడి త్రినాథ్, 5) బాలసాయి రమణ, 6) కావడి రామకృష్ణ అనువార్లను అధుపులోకి తీసుకుని వారి వద్దనుండి చిన్న చిన్న గంజాయి పొట్లాలు, గంజాయి తాగటానికి ఉపయోగించే పైపులు-2, మోటారు సైకిలు-1, మరియు సెల్ ఫోన్-1 స్వాధీనం చేసుకోవడం జరిగింది.

ఈ క్రమంలో పై వ్యక్తులకు గంజాయి అమ్మే వారి గురించి మరియు గంజాయి సరఫరాగురించి తదుపరి విచారించి తగుచర్య తీసుకోబడును.

పైన పట్టుకున్న వ్యక్తులను వారి వద్ద స్వాధీన పర్చుకున్న సోత్తును సంబంధిత పోలీస్ స్టేషన్లలో తదుపరి చర్య నిమిత్తం అప్పగించటం జరిగింది.

-- xx --